మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 306
పేజీలు : 3

మంగళవారం-09 జూన్, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారు



## హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు కట్టి పేదలకు

## పాలనా సమన్వయం కోసమే 3 కార్పొరేషన్లు

**టి మీడియా ,జూన్ 8 ,హైదరాబాద్ బ్యూరో:**

దేశంలో 6 పెద్ద (దిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూర్, హైదరాబాద్) నగరాలే దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయని సీఎం రేవంత్? రెడ్డి చెప్పారు. దిల్లీలో వాతావరణం ఎలా ఉందో చూశామని, కాలుష్యం వల్ల దిల్లీలో స్కూళ్లు, ప్రధాని కార్యాలయాన్నే మూసేశారని పేర్కొన్నారు. దేశంలోని అన్నీ ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయన్న ఆయన హైదరాబాద్ మాత్రం నివాసానికి అనుకూల నగరమని కొనియాడారు. పెద్ద నగరాల్లో ఉన్న సమస్యలు ఇక్కడ లేకుండా చేసేందుకు నిపుణులతో కమిటీ వేశామని, పాలనా సమన్వయం కోసమే 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబరాబాద్ కార్పొరేషన్‌లో ఐటీ కంపెనీలు ఉన్నాయని, దేశ ఐటీ ఎగుమతుల్లో 16.77 శాతం హైదరాబాద్ నుంచే సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు.అంతకు ముందు రూ.1674.74 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ముందుగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనం, మియాపూర్‌లో ద్విముఖ పైవంతెన, 2 అండర్‌పాస్‌లు, మియాపూర్ నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్ వరకు ఆరు వరుసల ద్విముఖ పైవంతెన, శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మియాపూర్ లక్ష్మీనగర్‌లో బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు.

**బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారు**

ఎన్నికలకు 6 నెలల ముందు రాజకీయం మాట్లాడుకుందామని, ఈ రెండేళ్లు అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను పంపిస్తేనే మోదీ ప్రధానమంత్రి అయ్యారని అన్నారు. 8 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు గులాంలా ఎందుకు పనిచేస్తున్నారని ఆయన నిలదీశారు. ఇక్కడ ఉన్న ప్రజలు మీకు ఓట్లు వేయలేదా? అని ప్రశ్నించారు.

రెండేళ్లలో ఏం చేయలేదని తనను అడుగుతున్నారని ముందు మీరేం చేశారో చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు నీటి పారుదల ప్రాజెక్టు నిధులు రాకుండా అడ్డుపుల్ల పెట్టారని ధ్వజమెత్తారు. సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తే ఆహా ఓహో అంటున్న వీళ్లు మూసి ప్రక్షాళనకు సహకరించమని బీజేపీ ఎంపీలు అడగాలి కదా అని చెప్పారు.

**నేను ఒప్పిస్తే ఆయన ఆపుతున్నారు**

తాను దిల్లీకి వెళ్లిన 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి వెళ్లి అన్ని పనులకు అడ్డుతగులుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దిల్లీకి ఇద్దరం కలిసి వెళదాం అంటే కిషన్‌రెడ్డి రావట్లేదన్నారు. తాను మోదీని కలిసిన 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి కలుస్తున్నారని, తాను ఏ కేంద్రమంత్రిని కలిస్తే 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి వెళ్లి కలుస్తున్నట్లు చెప్పారు. తాను వెళ్లి ప్రాజెక్టుల కోసం ప్రధానిని, కేంద్రమంత్రులను ఒప్పిస్తే, నిధులు, ప్రాజెక్టులు ఇస్తే కాంగ్రెస్‌కు, రేవంత్‌రెడ్డి పేరు వస్తుందని కిషన్‌రెడ్డి కర్ర అడ్డం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా కేసీఆర్?పై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. 12 ఏళ్లుగా ప్రధాని మోదీ ఏం చేశారో రెండేళ్లు సీఎంగా తాను ఏం చేశానో చర్చకు సిద్ధమన్నారు. గాజులరామారంలో వంద ఎకరాల్లో అంతర్జాతీయ బస్ టెర్మినల్‌ను నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. విశ్వనగరంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.హైదరాబాద్? నగరంలో లక్ష ఇళ్లు కట్టించి ప్రజలకు కేటాయిస్తామని, ఏ ప్రాంతం వారికి అక్కడే ఇల్లు కట్టించి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కబ్జా చేసిన ప్రభుత్వ భూములు గుర్తించి స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఇప్పటి వరకు రూ.10 వేల కోట్లు చెల్లించామన్న ఆయన మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు కొనిచ్చినట్లు తెలిపారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ మహాలక్ష్మి పథకం వల్లే లాభాల్లోకి వచ్చిందన్నారు.

# 50 కి.మీ-2 గంటలు

- **భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకోవడం**

**టీ మీడియా,జూన్ 8, భోగాపురం :**



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చే నెలలో అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా సన్నాహాలు చేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే విమానాశ్రయం ప్రారంభానికి ముందే ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్న అంశం అక్కడికి చేరుకునే రవాణా సౌకర్యాలు, ట్రాఫిక్ సమస్యలు.

**విశాఖ నుంచి 1-2 గంటల ప్రయాణం**

భోగాపురం విమానాశ్రయం విశాఖపట్నం నగరానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. దూరం తక్కువగానే ఉన్నప్పటికీ నగరంలోని ట్రాఫిక్ రద్దీ కారణంగా అక్కడికి చేరుకోవడానికి ప్రస్తుతం గంటన్నర నుంచి రెండు గంటల వరకు సమయం పడుతోంది. నగరంలోని ప్రధాన కూడళ్లను దాటుకుని విమానాశ్రయానికి చేరుకోవాల్సి రావడం వల్ల ప్రయాణికులు ముందుగానే బయలుదేరాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**పేరుకే ప్రత్యామ్నాయ మార్గాలు**

విమానాశ్రయానికి చేరుకునేందుకు పలు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ వాటి ద్వారా కూడా సమయపరంగా పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. హనుమంతువాక, ఎండాడ, పీఎంపాలెం, మధురవాడ, కొమ్మాది, మారికవలస, ఆనందపురం మార్గాల్లో ప్రయాణించినా రద్దీ వేళల్లో సుమారు గంటా 50 నిమిషాల సమయం పడుతోందని అధికారులు గుర్తించారు. దీంతో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ మార్గాలున్నా ప్రయాణ సమయం మాత్రం తగ్గడం లేదు.

**అనకాపల్లి నుంచి వేగంగా చేరుకునే అవకాశం**

ఆశ్చర్యకరంగా విశాఖ నగరంతో పోలిస్తే ఎక్కువ దూరంలో ఉన్న అనకాపల్లి నుంచి భోగాపురానికి తక్కువ సమయంలో చేరుకునే అవకాశం ఉంది. అనకాపల్లి నుంచి విమానాశ్రయం దూరం సుమారు 80 కిలోమీటర్లు అయినప్పటికీ ఎన్‌హెచ్-16 బైపాస్ మార్గంలో ఆనందపురం మీదుగా ప్రయాణిస్తే గంటన్నరలోనే చేరుకోవచ్చు. ఈ మార్గంలో ట్రాఫిక్ అంతరాయాలు తక్కువగా ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు.

**నగరంలోని ప్రాంతాల వారీగా ప్రయాణ సమయం**

స్టీల్‌ప్లాంట్ ప్రాంతం నుంచి బయలుదేరే ప్రయాణికులు లంకెలపాలెం, సబ్బవరం మీదుగా ఎన్‌హెచ్-16 చేరుకుని ఆనందపురం ద్వారా భోగాపురం వెళ్లేందుకు సుమారు గంటా 40 నిమిషాలు పడుతోంది. గాజువాక ప్రాంతం నుంచి కూడా దాదాపు ఇదే సమయం. బీచ్ రోడ్డు నుంచి భీమిలి మీదుగా వెళ్లే వారికి గంటా 35 నిమిషాలు, హనుమంతువాక నుంచి అడవివరం-ఆనందపురం మార్గంలో ప్రయాణించే వారికి గంటా 40 నిమిషాల సమయం పడుతోంది.

**కొత్త రోడ్లపై సందేహాలు**

ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వీఎంఆర్‌డీఏ (విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ) ఏడు కొత్త రోడ్లను ప్రతిపాదించింది. అయితే అడవివరం-శొంఠ్యాం, వేపగుంట-పినగాడి రోడ్లు మినహా మిగిలిన రోడ్ల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని నిపుణులు భావిస్తున్నారు. తిమ్మాపురం-మారికవలస, బోయపాలెం-కాపులుప్పాడ, భీమిలి-దొరతోట రోడ్లు ప్రధానంగా స్థానిక ప్రాంతాల అనుసంధానానికే ఉపయోగపడనున్నాయని అభిప్రాయపడుతున్నారు. దీంతో భోగాపురం విమానాశ్రయం ప్రారంభమయ్యే నాటికి రవాణా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు.

# థాంక్యూ డార్లింగ్

## విలేకరిపై కోపంతో మైక్ తీసేసి ఇంటర్వ్యూ మధ్యలోనే వెళ్లిపోయిన ట్రంప్

**టి మీడియా ,జూన్ 8 , ఢిల్లీ బ్యూరో :**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన ఘాటైన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. ప్రముఖ టెలివిజన్ నెట్‌వర్క్ ఎన్?సీబీ నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఎన్నికల పారదర్శకత, మీడియా నిష్పాక్షికత వంటి అంశాలపై మహిళ జర్నలిస్ట్?తో ట్రంప్?నకు వాగ్వాదం జరిగింది. దీంతో సహనం కోల్పోయిన ట్రంప్ మైక్రోఫోన్‌ను తీసి నేలకేసి కొట్టారు. మీడియాను అక్రమమైన నెట్‌వర్క్, నీచమైన పత్రికలు అంటూ తిట్టిపోస్తూ ఇంటర్వ్యూను ముగించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**ఎన్నికల అక్రమాల ఆరోపణలపై ప్రశ్నలు**

మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో భాగంగా ట్రంప్?ను క్రిస్టెన్ వెల్కర్ అనే మహిళ జర్నలిస్ట్ ఇంటర్వ్యూ చేశారు. ఇరాన్‌తో యుద్ధం ఎందుకు చేశారని ప్రశ్నించగా, ట్రంప్ అసలు అలాంటి హామీనే ఇవ్వలేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇంటర్వ్యూలో ప్రధానంగా 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు, అలాగే కాలిఫోర్నియాలో జరిగిన ఓటింగ్ విధానంపై ట్రంప్ గతంలో చేసిన వ్యాఖ్యల గురించి చర్చ జరిగింది. ఆ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న నేపథ్యంలో, ఆ ఆరోపణలకు సంబంధించిన ఆధారాల గురించి వెల్కర్ ప్రశ్నించారు. దీనికి స్పందించిన ట్రంప్, తాను చూసిన విషయాలు, ప్రజల నుంచి విన్న సమాచారం ఆధారంగా మాట్లాడుతున్నానని చెప్పారు. అయితే అలాంటి వాదనలు మాత్రమే సరిపోవని, స్పష్టమైన ఆధారాలు అవసరమని జర్నలిస్ట్ చెప్పడంతో చర్చ మరింత వేడెక్కింది. ప్రశ్నల పరంపర కొనసాగుతుండటంతో ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు.

**మీడియాపై ట్రంప్ తీవ్ర విమర్శలు**

చర్చ క్రమంగా ఎన్నికల అంశం నుంచి మీడియా పాత్రపైకి మళ్లింది. అమెరికాలోని ప్రధాన వార్తా సంస్థలు వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. ఎన్?సీబీతో పాటు పలు ప్రముఖ మీడియా సంస్థలు ఒకే విధమైన రాజకీయ ధోరణితో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. తన అభిప్రాయాలను ప్రశ్నించడం కంటే వాటిని ఖండించడానికే మీడియా ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని ఆయన అన్నారు. మీడియా సంస్థలు ప్రజలకు పూర్తి నిజాలు తెలియజేయడం లేదని, అందువల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాంకర్ క్రిస్టెన్ వెల్కర్‌పైనా ట్రంప్ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. ఆమెను ఉద్దేశించి విమర్శనాత్మక వ్యాఖ్యలు చేయడంతో స్టూడియోలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే తాను నిష్పాక్షికంగా ప్రశ్నలు అడుగుతున్నానని వెల్కర్ స్పష్టం చేశారు.

**ఇక చాలు అంటూ ఇంటర్వ్యూకు ముగింపు**

వాదనలు కొనసాగుతుండగా ట్రంప్ ఒక్కసారిగా ఇంటర్వ్యూను ముగించాలని నిర్ణయించుకున్నారు. "ఇక చాలు. ఈ చర్చను ఇక్కడితో ముగిద్దాం. థ్యాంక్యూ డార్లింగ్" అని చెబుతూ పైకి లేచారు. తాను ఇప్పటికే తగినంత సమయం కేటాయించానని, మరింత చర్చ అవసరం లేదని పేర్కొన్నారు. ఇంటర్వ్యూను కొనసాగించాలని వెల్కర్ ప్రయత్నించినప్పటికీ ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. కార్యక్రమం కోసం తాను ప్రత్యేకంగా వచ్చిన విషయాన్ని గుర్తు చేసినా, ఇప్పటికే చాలా సమయం ఇచ్చానని ట్రంప్ బదులిచ్చారు. అనంతరం మీడియా వ్యవహార శైలిపై మరోసారి విమర్శలు గుప్పించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**జర్నలిస్టులతో ట్రంప్‌నకు కొత్తేమీ కాదు**

డొనాల్డ్ ట్రంప్, అమెరికా మీడియా మధ్య విభేదాలు కొత్త విషయం కాదు. రాజకీయాల్లోకి పాటు అధ్యక్ష పదవిలో ఉన్న సమయంలోనూ పలువురు జర్నలిస్టులు, మీడియా సంస్థలతో ఆయన తరచూ ఘర్షణకు దిగారు. ఇటీవల కూడా ఒక మీడియా సమావేశంలో సీఎన్ఎన్ జర్నలిస్టుతో ట్రంప్‌నకు వాగ్వాదం జరిగింది. ఆ సందర్భంగా ఆ మీడియా సంస్థను తీవ్రంగా విమర్శించారు. అంతేకాకుండా కొన్ని వార్తా సంస్థలు ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.



## విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

- **9 మంది మృతి, పలువురికి గాయాలు**

**టి మీడియా ,జూన్ 8 ,విశాఖపట్నం :**

విశాఖ స్టీల్? ప్లాంట్?లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ఇవాళ(సోమవారం) స్టీల్?ప్లాంట్?లోని ఎస్?ఎంఎస్?-2, ఎస్?టీసీ-3 హీట్? ఎఫ్?జీలో స్టీల్? మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ఒక్కసారిగా పేలడంతో ఉక్కుద్రవం లీకైంది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ విషాద ఘటనలో 9 మంది అక్కడికక్కడే మృతిచెందగా పలువురు క్షతగాత్రులయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1500 డిగ్రీల వేడితో స్టీల్? మెటల్ లిక్విడ్?ను ల్యాడిల్? ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్? చేస్తున్న క్రమంలో ప్రమాదం జరిగినట్లుగా సమాచారం. ప్రమాద ఘటనతో స్టీల్?ప్లాంట్ కార్మికులు, ఉద్యోగులు భయాందోళనలతో బయటకు పరుగులు తీశారు. సమాచారమందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు.

**మృతులు వీరే** : ఈ ప్రమాదంలో అప్పారావు, కృష్ణ, ప్రభాకర్ రావు, అప్పలరాజు, త్రినాథ్, రమణ, కుమార్?లు మృతిచెందినట్లుగా గుర్తించారు. మరో ఇద్దరికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. వీరిలో ఐదుగురు విశాఖ ఉక్కు కర్మగాయం ఉద్యోగులు కాగా, ముగ్గురు ఒప్పంద కార్మికులని అధికారులు వివరించారు. మరోవైపు రావూరి మల్లికార్జునరావు, అర్జున అప్పారావు, సూరిబాబు, పల్లెల శ్రీనివాస్, సత్యనంద్, పైడిరాజులను హాస్పిటల్?కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి** విశాఖ స్టీల్?ప్లాంట్?లో జరిగిన ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్? ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్? వేదికగా ఆయన ట్వీట్ చేశారు. ప్రమాద ఘటనపై ఆయన అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులుచనిపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. సహాయక చర్యల గురించి స్టీల్? ప్లాంట్‌అధికారులు సీఎంకు వివరించారు. అన్నిశాఖల సమన్వయంతో సహాయ


మిగతా 3లో..

# తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు

**జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశం**

**టి మీడియా ,జూన్ 8 ,హైదరాబాద్ బ్యూరో :**





తెలంగాణ రైతాంగానికి చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించాయి. ఇప్పటికే బంగాళాఖాతం, కేరళ, తమిళనాడు, కర్ణాటకలో నైరుతి పవనాలు పూర్తిగా విస్తరించగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో 30 శాతం విస్తరించాయి.

**తెలంగాణకు సకాలంలోనే నైరుతి**

ఒకటి రెండు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఈసారి కేరళ తీరాన్ని నాలుగు రోజులు ఆలస్యంగా తాకిన తెలంగాణలోకి మాత్రం సకాలంలో ప్రవేశించాయి. నైరుతి ఆగమనంతో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉంది.జూన్ 4న కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు జూన్? 06 ఏపీలోని రాయలసీమ ప్రాంతంలోకి ప్రవేశించడంతో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రాకకు ముందునుంచే తెలంగాణలోని పలు గ్రామాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్?నగర్?లో వర్షానికి రహదారులు జలమయం అయ్యాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఎండ వేడికి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. నైరుతి రుతుపవనాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ఉంటుంది. అది ఎలా అంటే కొన్ని అంశాలను పరిశీలిస్తే మనకు లోతుగా అవగాహన వస్తుంది.

**వ్యవసాయ రంగానికి ఊతం**

భారతదేశంలోని ప్రధానంగా పండించే వరి, పత్తి, మిరప, వేరుశనగ, మొక్కజొన్న, చెరకు, పప్పుధాన్యాల సాగు పూర్తిగా ఈ కాలం వర్షాలపైనే ఆధారపడి ఉంటుంది. దేశంలో కోట్లాది మంది రైతులు, వ్యవసాయ కూలీల బతుకుదెరువు ఈ నైరుతి రుతుపవనాల కదలికలపైనే ఉంటుంది.

**నీటి వనరులు పునరుద్ధరణ**

ఈ కాలంలో కురిసే విస్తారమైన వర్షాల వల్ల ఎండిపోయిన బావులు, బోరుబావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. కృష్ణా, గోదావరి వంటి ప్రధాన నదులు, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఈ వర్షాల వల్లే జలకళను సంతరించుకుంటాయి. వీటి వల్ల మత్స్య సంపద (స్థానిక వనరు) పెరిగి ఆదాయం సమకూరుతుంది. గ్రామాల్లోని చేతివృత్తులకు పని లభిస్తుంది.

**నీటితోనే బతుకు**


వర్షాల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు సంభవిస్తాయి. వానలకు చెరువులు నిండటంతో ప్రభుత్వం ఉచితంగా వదిలే చేప పిల్లలు వేగంగా పెరుగుతాయి. ఇది మత్స్యకారుల కుటుంబాలకు భారీ ఆదాయాన్ని ఇస్తుంది. భూమిలో తేమ పెరిగి తాటి, ఈత చెట్లు ఏపుగా పెరుగుతాయి. దీంతో గీత కార్మికులకు ఉపాధి మరింత మెరుగవుతుంది. రైతులు సాగుకు ఉపయోగించే పనిముట్ల మరమ్మతుల అవసరం పడుతుంది. దీంతో విశ్వబ్రాహ్మణులకు ఉపాధి పెరగడంతో ఆదాయం పొందుతారు. ఇలా ఒక్కటి కాదు గ్రామంలో ఉన్న అన్ని సామాజిక వర్గాల వారికి, చేతి వృత్తులకు నీటితో విడదీయలేని అనుబంధం ఉంది.

**ఆర్థిక వ్యవస్థకు బలం**

ఈ వానల వల్ల పంటలు ఉత్పత్తి జరగుతుంది. దేశంలో తగినంత ఆహార ధాన్యాలు ఉంటే ఆహార కొరత రాకుండా ఉంటుంది. దీని వల్ల దేశంలో ఆహర కొరత ఉండదు. పంటలు బాగా పండితే మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య మానవుడి కొనుగోలు శక్తికి తగినట్లుగా అదుపులో ఉంటాయి.

**పర్యావరణం, విద్యుత్ ఉత్పత్తి**

జలాశయాల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల తక్కువ ఖర్చుతో జలవిద్యుత్ ఉ త్పత్తి పెరుగుతుంది. దీంతో థర్మల్? విద్యుదుత్పత్తి తగ్గి బొగ్గు మండిచడం తగ్గుతుంది. దీని వల్ల కాలుష్యం తగ్గి పచ్చదనం పెరుగుతుంది. ఇంకా అనేక లాభాలు ఉన్నాయి. కండలు కరిగే వేసవి కాలం తర్వాత వచ్చే నైరుతి గాలులు భూతాపాన్ని తగ్గించి, పకృతి మొత్తాన్ని పచ్చదనంతో నింపుతాయి. ఇది ఒకరకంగా అద్భుతమైన శక్తి అనే చెప్పాలి.



## ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం

- **ప్రతీకార దాడులు వద్దంటూ నెతన్యాహుకు ట్రంప్ ఫోన్!**

**టి మీడియా ,జూన్ 8 , ఢిల్లీ బ్యూరో :**

పశ్చిమాసియాలో శాంతి ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగేలా ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు దూసుకెళ్లాయి. లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడులకు ప్రతికారంగానే తాము ఈ చర్యకు దిగినట్లు టెహ్రాన్ స్పష్టం చేసింది. ఇరాన్‌పై భీకర ప్రతీకార దాడులు చేస్తామని ఇజ్రాయెల్ తెలిపింది. అయితే వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్ ప్రధానికి ఫోన్ చేసి ప్రతీకారదాడుల నిర్ణయాన్ని మానుకోవాలని సూచించారని అంతర్జాతీయ మీడియా తెలిపింది. ఈ ఉద్రిక్తతలతో ఇరాక్ సహా పలు దేశాలు తమ గగనతలాలను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నాయి.

**కాల్పుల విరమణ తర్వాత తొలి దాడి**

ఏప్రిల్ ప్రారంభంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఇరాన్ నుంచి ఇజ్రాయెల్‌పై జరిగిన తొలి ప్రత్యక్ష క్షిపణి దాడి ఇదే. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సోమవారం తెల్లవారుజామున ఇరాన్ క్షిపణులను ప్రయోగించింది. లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడులకు ప్రతికారంగానే తాము ఈ చర్యకు దిగినట్లు టెహ్రాన్ స్పష్టం చేసింది. దేశంలోని పలు ప్రాంతాల్లో హెచ్చరిక సైరన్లు మోగినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాం (ఐడీఎఫ్) వెల్లడించింది. ఇరాన్ మొత్తం 11 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు ప్రకటించింది. వాటన్నింటినీ గగనతలంలోనే విజయవంతంగా అడ్డుకున్నామని తెలిపింది. ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని వెల్లడించింది. ప్రమాదం ఉన్న ప్రాంతాల ప్రజలకు మొబైల్ ఫోన్ల ద్వారా ముందస్తు హెచ్చరికలు కూడా పంపించినట్లు పేర్కొంది. భద్రతా మార్గదర్శకాలను పాటించాలని ప్రజలకు

మిగతా 3లో..

# ఫిలిప్పీన్స్‌లో 7.8 తీవ్రతతో భారీ భూకంపం

- 3 అడుగుల మేర సునామీ అలలు

**టి మీడియా ,జూన్ 8 , ఢిల్లీ బ్యూరో :**

ఫిలిప్పీన్స్‌లో సోమవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. దేశ దక్షిణ భాగంలోని మిండానో ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 7.8 తీవ్రతతో భూమి కంపించింది. దీంతో ఫిలిప్పిన్స్ తీరంలో మూడడుగుల ఎత్తు వరకు సునామీ అలలు ఎగసిపడ్డాయి . ప్రజలు ఎత్తైన ప్రాంతాలకు వెళ్లాలని అధ్యక్షుడు మార్కోస్ సూచనలు చేశారు. అయితే ఈ భూకంపం కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోగా, 200 మందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు.స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7:37 గంటలకు ఈ భూకంపం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. జనరల్ శాంటోకు నైరుతి దిశగా 13 కిలోమీటర్ల దూరంలో, భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో సునామీ హెచ్చరిక జారీ చేసింది. ఫిలిప్పీన్స్‌లోని కొన్ని తీర ప్రాంతాల్లో మూడు మీటర్ల వరకు (దాదాపు 10 అడుగులు) ఎత్తున్న సునామీ అలలు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. అయితే టెరెసిటో బకోల్కోల్ వెల్లడించిన వివరాల ప్రకారం, సుల్తాన్ కుదరత్, సంరగాని ప్రావిన్సుల్లో సుమారు ఒక మీటర్ (మూడు అడుగులు) ఎత్తున్న సునామీ అలలు నమోదయ్యాయి. మరికొన్ని ప్రాంతాల్లో చిన్న స్థాయి సముద్ర అలల మార్పులు కనిపించాయి.

**విద్యుత్ అంతరాయం**

భూకంపం కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు సమాచారం. అయితే ప్రస్తుతానికి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడికాలేదు. సహాయక బృందాలు పరిస్థితిని అంచనా వేస్తున్నాయి. జనరల్ శాంటోస్ నగరంలోని ఒక షాపింగ్ మాల్, ఒక ప్రముఖ యూనివర్సిటీ భవనం పాక్షికంగా కూలిపోయాయి. ఒకరు మరణించగా, పలువురు గాయపడ్డారు. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే ఈ ప్రమాదం జరగడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. నాలుగు అంతస్తుల వాణిజ్య భవనంలోని ఒక భాగం కూలిపోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. భవనంలో ఉన్న సిబ్బంది వెంటనే బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. కొన్ని ప్రాంతాల్లో భవనాల నుంచి శిథిలాలు కిందపడటంతో పార్క్ చేసిన వాహనాలు దెబ్బతిన్నాయి



**ప్రజలకు అధ్యక్షుడి హెచ్చరిక**

ప్రజలు భద్రత కోసం ఎత్తైన ప్రాంతాలకు వెళ్లాలని ఫిలిప్పీన్స్? అధ్యక్షుడు మార్కోస్ పిలుపునిచ్చారు. సునామీ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. ప్రాణాల కంటే విలువైనది మరేదీ లేదని పేర్కొన్నారు. అలాగే మిండనావో ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, విపత్తు నిర్వహణ సంస్థలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వెంటనే ఎత్తైన ప్రాంతాలకు లేదా లోతట్టు ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లాలని అధికారులు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

**పొరుగు దేశాలకూ హెచ్చరిక**

ఇండోనేషియా, మలేసియా తీర ప్రాంతాల్లో ఒక మీటరు వరకు ఎత్తున్న అలలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. అలాగే తైవాన్, జపాన్, పపువా న్యూ గునియా కూడా సహా పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలోని పలు ద్వీప దేశాలకు కూడా అప్రమత్త సూచనలు జారీ చేశారు.

**విపత్తులకు కేంద్రంగా ఫిలిప్పీన్స్**

ఫిలిప్పీన్స్ ప్రపంచంలో అత్యధిక ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే దేశాల్లో ఒకటి. ఇది పసిఫిక్ మహాసముద్రాన్ని చుట్టుముట్టిన పసిఫిక్ రింగ్? ఆఫ్? ఫైర్? అనే ప్రాంతంలో ఉండటంతో తరచూ భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు సంభవిస్తుంటాయి. అంతేకాకుండా ప్రతి ఏడాది సుమారు 20 వరకు తుఫాన్లు, ఉష్ణమండల తుఫాన్ల ప్రభావాన్ని కూడా ఈ దేశం ఎదుర్కొంటోంది. ప్రస్తుతం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక బృందాలు పరిస్థితిని అంచనా వేస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

# చేపలకు భారీ డిమాండ్

- 200 శాతం పెరిగిన ధరలు
- అయినా జోరుగా కొనుగోళ్లు

**టి మీడియా ,జూన్ 8 ,హైదరాబాద్ బ్యూరో :**



ప్రతి ఏటా మృగశిర కార్తె తొలిరోజున ప్రజలంతా చేపలు తినటం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ సందర్భంగా చేపలకు భారీగా డిమాండ్? పెరిగింది. చేపల ధరలు ఆకాశాన్నంటాయి. నల్గొండ, మిర్యాలగూడలోని మార్కెట్లలో చేపల రేట్లు ఒక్కసారిగా పెరిగి ఆకాశానంటుతున్నాయి. సాధారణ రోజుల కంటే ఈరోజు వాటి ధరలు 200 శాతం అధికమయ్యాయి. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చేపలు కొనుగోలు చేయటానికి సిద్ధమయ్యారు. దీంతో ఆ మార్కెట్లలో రద్దీ ఏర్పడింది. ధరలు పెరిగినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రజలు చేపలను కొనటానికి మొగ్గు చూపారు.

**పెద్దల విశ్వాసం ఇదే**

సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తె అంటారు. ఎండాకాలం ముగిసిన తర్వాత తొలకరి జల్లులు, వర్షాలు మొదలయ్యే సమయం ఇది. ఈ కారణంగా వాతావరణంలో మార్పులు సంభవించడంతో, శరీరంలో కూడా అనేక మార్పులు సంభవిస్తాయి. రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. సీజనల్ వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు తలెత్తే అవకాశం ఉంది. అందుకే మృగశిర కార్తె రోజున ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు చేపలను విరివిగా తినాలని పెద్దలు చెబుతుంటారు. దీనివల్ల శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక గ్రామసభ

**టీ మీడియా,జూన్ 8 టేక్మాల్:**



టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్"లో భాగంగా సోమవారం ఒక ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి డీపీఓ యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభకు గ్రామానికి చెందిన మహిళలు, పాల్గొన్నారు.చెత్త వర్గీకరణతోనే గ్రామ పరిశుభ్రత: డీపీఓ యాదయ్యఈ సందర్భంగా డీపీఓ యాదయ్య మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్లలోనే తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త మరియు విషపూరిత చెత్తను విడివిడిగా వర్గీకరించి గ్రామపంచాయతీకి అందించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా గ్రామ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా.. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ ప్రత్యేక గ్రామసభలో ఎమ్మార్వో తులసిరాం, ఉప సర్పంచ్ మాధవి నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి రాందాస్ చౌహాన్, వార్డు సభ్యులు లక్ష్మీ, రవిశంకర్, కృష్ణవేణి, నరసింహులు, ఎండి కరీం, డబ్బు బాగమ్మ పాల్గొన్నారు. అలాగే పెంటయ్య, అగ్రికల్చర్ ఏఈఓ మహేష్, ఉపాధ్యాయులు సంధ్య, అశోక్, ఐకేపీ దుర్గయ్య, ఈజీఎస్ బీరప్ప, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, విఓ లీడర్స్, రిటైర్డ్ టీచర్ రాందాస్, ధనంజయ, పట్లోళ్ల నరసప్ప, రాజు, అందోల్ కిష్టయ్య, పెద్దదుర్గానోళ బాలయ్య, కంకర కృష్ణ, అనంత్ మరియు గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్డు సభలు విజయవంతం

**టీ మీడియా, జూన్ 8,ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించేందుకు వార్డు సభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, మార్కెట్ యార్డ్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, 4వ వార్డు కౌన్సిలర్, 5వ వార్డు కౌన్సిలర్, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ జి. నాగమణి రాజేష్ మాట్లాడుతూ, వార్డు సభలు ప్రజాస్వామ్యానికి బలమైన వేదికలని, ప్రజల అభిప్రాయాలు ,అవసరాల ఆధారంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి పౌరుడు పట్టణ పరిశుభ్రత మరియు అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్‌పర్సన్ ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎ. నరేష్ కుమార్ మాట్లాడుతూ, వార్డు సభల్లో ప్రజల నుండి అందిన వినతులు, సమస్యలను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఘన వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ పన్నుల చెల్లింపుపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కోరారు. 4వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి అల్లి శంకరమ్మ మాట్లాడుతూ, వార్డు అభివృద్ధికి అవసరమైన రహదారులు, కాలువలు, వీధి దీపాలు మరియు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి సాధిస్తామని అన్నారు. 5వ వార్డు కౌన్సిలర్ శ్రీ దండు శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజలు వార్డు సమస్యలను వార్డు సభల ద్వారా తెలియజేయాలని సూచించారు. స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జయన్న మాట్లాడుతూ, రహదారి భద్రతా నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటింపు ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు.

స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష నాణ్యమైన విద్యా సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- సర్పంచ్ నరసింహారావు దేశ్ పాండే

**టీ మీడియా, జూన్8, టేక్మాల్ :**



దాదాయిపల్లి గ్రామ పంచాయతీని సర్వతోముఖాభివృద్ధి పథంలో పయనింపజేస్తూ, జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని స్థానిక సర్పంచ్ నరసింహారావు దేశ్ పాండే అన్నారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి, ప్రతిపాదనలకు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని, ఇందుకు గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని కోరారు. సభలో ముఖ్యంగా తాగునీటి వ్యవస్థ మెరుగుదల, మురుగు కాల్వల నిర్మాణం, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు.

**50 సీసీ కెమెరాలు**

గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు దాదాయిపల్లి, మల్కాపూర్ గ్రామాలకు కలిపి ఉమ్మడిగా 50 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామసభలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ, గ్రామ ఆస్తుల పరిరక్షణ, అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక నిఘాతో పాటు బెల్ట్ షాపులను పూర్తిగా అదుపు చేయవచ్చని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్, పోలీస్ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సై సేవలు అభినందనీయం

- పలుస శంకర్ గౌడ్

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**



పోలీస్ శాఖలో దాదాపు ముప్పై ఎనిమిది సంవత్సరాల పాటు సేవలందించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఎ ఎస్ఐ సుబ్బరాజును సాహితీ కళా వేదిక సభ్యులు సోమవారం వనపర్తిలో ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ పనిని దైవంగా భావించి వృత్తి ధర్మాన్ని చిత్త శుద్ధితో నిర్వహించారని, ఏనాడు విధుల పట్ల నిర్లక్ష్యం చూపలేదని కొనియాడారు. మూడున్నర దశాబ్దాలకు పైగా సాగిన తన ఉద్యోగ జీవితంలో ఉత్తమ వ్యక్తిత్వంతో బాధ్యతా యుతంగా పని చేశారని అన్నారు.ఆయన పోలీస్ శాఖకు అందించిన సేవలకుగాను ఉన్నతాధికారుల ప్రశంసలతో పాటు జిల్లా యంత్రాంగం పక్షాన ఉత్తమ సేవా పురస్కారాలు కూడా అందుకున్నారని వివరించారు. కళా వేదిక ప్రతినిధులు సుబ్బరాజు దంపతులను శాలువ జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డి ఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్,ప్రధానోపాధ్యాయులు గణేష్ కుమార్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాస్, ఓమేష్, రు.

# ఎంవిఐగా బాధ్యతలు చేపట్టిన మెగా గాంధీ

**టీ మీడియా,జూన్ 8, పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ నూతన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా జి మెగా గాంధీ పదవీ బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఇంతక ముందు పని చేసిన వాసుదేవరావు బదిలీ పై వెళ్ళారు ఎం వి ఐ గా బాధ్యతలు చేపట్టిన మెగా గాంధీ మాట్లాడుతూ వాహనదారులు ఏజెంట్ లను ఆశ్రించకుండ రిజిస్ట్రేషన్ లు పర్మిట్లు లైసెన్సు ల కోసం నేరుగా ఆఫీసు కు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు పట్టణ పరిదిలోని వాహన చోదకులు అందరు లైసెన్సు లు వాహనానికి సంబంధించిన అన్ని పేపర్లు ఉంచుకోవాలని ముఖ్యంగా ఇన్స్యూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్ నెస్ లు దగ్గర ఉంచుకోవాలని ముఖ్యంగా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపొద్దని అన్నారు.

# అగ్ని వీర్‌ను సన్మానించిన తాసిల్దార్

**టీ మీడియా, జూన్ 8, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జీకే మోహన్ జూరాల గ్రామానికి చెందిన కావలి నవదీప్ తండ్రి కావలి మన్యం ను భారత్ సైన్యంలో అగ్ని వీర్ గా సెలెక్ట్ అయినందుకు తాసిల్దార్ ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు వారితోపాటు జూరాల సర్పంచ్ చిన్న నరసింహులు చిన్న గోవిందు, మధు బివిస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ ,ఉమ్మడి మండలాల ఇన్చార్జి అశోక్ కుమార్ మోట్లంపల్లి మండల నాయకులు గుడిసె శ్రీనివాసులు, వీఆర్వో రంజిత్ కుమార్, జూరాల వార్డు నెంబర్ నరసింహ, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కావలి మన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఇక 'ఎమర్జెన్సీ'కీ నో టెన్షన్..?!

- వైద్య కళాశాలల్లో సీసీహెచ్ బ్లాకులు

**టి మీడియా ,జూన్ 8 ,హైదరాబాద్ బ్యూరో :**

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎమర్జెన్సీ కోసం వెళ్లే వారికి క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్ (సీసీహెచ్‌బీ) కేంద్రాలు సేవలందిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 31 వైద్య కళాశాలలకు మంజూరైన కేంద్రాలకు సంబంధించి ఐదు జిల్లాల్లో వంద శాతం పనులు పూర్తవ్వడంతో సేవలు ప్రారంభించారు. దాదాపుగా 16 ప్రాంతాల్లో భవనాలు పూర్తయ్యాయి. అయితే వైద్యారోగ్య శాఖ క్రిటికల్ కేర్? కేంద్రాలను మరికొన్నింటిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తుంది. ఈ సంవత్సరం చివరి వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కేంద్రాలను ప్రారంభించనున్నారు.

**క్రిటికల్ కేర్ బ్లాక్ బడ్జెట్ ఎంతంటే**

'ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్' (పీఎం అభీమ్) ద్వారా క్రిటికల్ కేర్ బ్లాక్‌లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలోని మొత్తం 31 కేంద్రాలకు గానూ 29 చోట్ల 50 పడకలతో సీసీహెచ్?బీలు ఏర్పాటవుతున్నాయి. వీటిలో హైదరాబాద్?లోని ఫీవర్? హాస్పిటల్, కొండాపూర్?లో వంద పడకలతో క్రిటికల్ కేర్ బ్లాక్ కేంద్రాలు రానున్నాయి. వంద పడకలతో రూ.40.05 కోట్లు, 50 పడకలకు రూ.23.75 కోట్ల నిధులు రానున్నాయి.

**డాక్టర్లు, సిబ్బంది నియామకం పూర్తిగా జరగలేదు : నల్గొండ, కరీంనగర్, జగిత్యాల,**



నిజామాబాద్?, సంగారెడ్డి వంటి ఐదు జిల్లాల్లోని భవనాలు ప్రారంభమయ్యాయి. కానీ డాక్టర్లు, సిబ్బంది నియామకం పూర్తిస్థాయిలో జరగలేదు. నిర్మాణం పూర్తయిన తర్వాత వైద్య సిబ్బందిని నియమించాలి. దీంతో ప్రతి రోజు వందల మందికి సేవలు అందుతాయి. రాష్ట్రంలోని 23 కేంద్రాలకు పూర్తిస్థాయిలో నిధులతోపాటు మానవ వనరులు నియామకానికి సైతం పీఎం అభీమ్ కింద నిధులు వస్తాయి. మిగిలిన కేంద్రాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులను ఇవ్వాలి.

**క్రిటికల్ కేర్ బ్లాక్ ఎలా ఏర్పడ్డాయి**

ఈ ఆసుపత్రులకు కొవిడ్ సమయంలో రోగులు ఎక్కువగా రావడం మొదలుపెట్టారు. పేషెంట్ల తాకిడి ఎక్కువ అవ్వడంతో పడకలు దొరికేవి కావు. దీనిపై దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం, ప్రతి జిల్లాకు క్రిటికల్ కేర్? బ్లాక్?ను మంజూరు చేసింది. జిల్లాలో ఎలాంటి విపత్కర, అత్యవసర పరిస్థితులు ఏర్పడినా చికిత్స అందించడానికి వీటిని తయారు చేశారు.

**క్రిటికల్ కేర్ బ్లాక్ అంటే ఏమిటి**

అనారోగ్యం బాగాలేకపోయిన, అనుకోని ప్రమాదాలు జరిగిన, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు క్రిటికల్ కేర్? బ్లాక్?లు ఉపయోగపడతాయి. వీటిలో 24 గంటలు నిరంతర పర్యవేక్షణ, అత్యవసర చికిత్స అందించే విభాగం ఉంటుంది. అదే క్రిటికల్ కేర్. శ్వాసకోశ సమస్యలు, గుండె పోటు, మల్టీ - ఆర్గాన్ ఫెయిల్యూర్ వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడానికి ఈ బ్లాక్? ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

**క్రిటికల్ కేర్ బ్లాక్‌లో సౌకర్యాలు ఇలా**

కేంద్రంలో ఎమర్జెన్సీ ఏరియా, ఐసోలేషన్ వార్డులు, ఐసీయూ, ఆక్సిజన్ సరఫరా ఉన్న పడకలు ఉన్నాయి.వీటితో పాటు ప్రసవాలకు రెండు లేబర్ గదులు, శస్త్రచికిత్స చేసే ఆపరేషన్ థియేటర్లు, రోగులు కోలుకునేందుకు రికవరీ గదులు, పుట్టిన పిల్లల సంరక్షణకు అన్ని రకాల సదుపాయాల సౌకర్యం కల్పిస్తున్నారు.

50 పడకల కేంద్రంలో ఐదుగురు స్పెషలిస్టు వైద్యులు, 12 మంది మెడికల్ ఆఫీసర్లు, దాదాపుగా 66 మంది నర్సులు, ఎలైడ్ హెల్త్ నిపుణులు, నాలుగో తరగతి ఉద్యోగులు మొత్తం 101 మంది వరకు ఉండాల్సి ఉంటుంది.

రాష్ట్రంలోని ఉన్న అన్ని కేంద్రాల్లో సేవలు ప్రారంభమైనపుడు జిల్లాలోని ప్రజలకు మెరుగైన అత్యవసర చికిత్స స్థానికంగా అందుతుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

# బాసరలో యూపీఐ పనిచేయదు

- ఓన్లీ క్యాష్ మాత్రమే తీసుకుంటారు

**టి మీడియా ,జూన్ 8 ,హైదరాబాద్ బ్యూరో :**



ప్రస్తుత డిజిటల్? యుగంలో రోజు రోజుకి ఆన్?లైన్? చెల్లింపుల వాడటం బాగా పెరిగిపోయింది. డిజిటల్? విప్లవం పుణ్యమా అని బ్యాంకింగ్? సేవలు మన అరచేతిలోకి వచ్చేశాయి. మరి ముఖ్యంగా యూపీఐ వాడకం వచ్చిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరిగే పని లేకుండా ఇంటర్నెట్? ఉంటే చాలు చిటికెలో మొబైల్? నుంచి చెల్లింపులు చేసేస్తున్నారు. చిన్న బడ్డీ కొట్టు నుంచి పెద్ద షాపింగ్? మాల్స్? వరకు బిల్లు కట్టడం కోసం అందరూ ఆన్?లైన్? చెల్లింపు విధానానికే మొగ్గు చూపుతున్నారు. ఈ తరహాలో చెల్లింపు విధానాలు ప్రజలకు మేలు చేస్తున్నాయి.మరి ముఖ్యంగా జనాలకు చిల్లర సమస్య తీరిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో బాసరలో మాత్రం నగదు సహిత సేవలే నడుస్తున్నాయి. దీంతో భక్తులు ఇతరులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. బాసరలోని అమ్మవారి ఆలయంలో కొన్ని రోజులుగా డబ్బులు ప్రసాదాలు, అక్షరాభ్యాసాల టికెట్లు ఇస్తున్నారు. అమ్మవారి దర్శనం, అక్షరాభ్యాసాల కోసం ప్రతిరోజూ భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో బాసరలో మాత్రం డబ్బులు చెల్లిస్తేనే టిక్కెట్లు ఇస్తుండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

**నగదు కోసం ఉరుకులు - పరుగులు**

బాసరకు వచ్చే భక్తులు డబ్బులు తీసుకురాకపోతే పూజలు, ప్రసాదాలు కొనుగోలు, అమ్మవారి దర్శనం కష్టంగా మారుతోంది. ఇక దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు టికెట్ల కోసం వరుసలో నిల్చొని కౌంటరు దగ్గరకు వెళ్లే సరికి ఇక్కడ నగదు రహిత వ్యవస్థ లేదని డబ్బులు ఇవ్వాలని సిబ్బంది చెబుతున్నారు. అక్కడికి వచ్చే భక్తులంతా అసౌకర్యానికి గురవుతున్నారు. ఇక చేసేదేమీ లేక బయటకు వచ్చి డబ్బుల కోసం దగ్గరలో ఉన్న ఏటీఎం సెంటర్?లకు పరుగు తీస్తున్నారు. ఇక అందులోనూ సమయానికి డబ్బులు లేకపోతే పక్కన ఉన్న దుకాణాలకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది దుకాణాదారులు యూపీఐ సేవలను పునరుద్ధరించాలని భక్తులు వేడుకుంటున్నారు.బాసర ఆలయంలో డిజిటల్? చెల్లింపులు కొన్ని రోజులుగా నిలిచిపోయిన మాట నిజమే. యూపీఐ సేవల వల్ల బ్యాంకులో పది శాతం కమీషన్? కట్? అవుతుందని సేవలు నిలిపివేశాం. బ్యాంకు అధికారులతో మాట్లాడి యూపీఐ సేవలకు పునరుద్ధరించి భక్తుల ఇబ్బందులను తొలగిస్తాం" - అంజనీదేవి, ఆలయ్? ఇన్?ఛార్జి ఈఓ

**పెరిగిన అభిషేకం, లడ్డూ ధర**

బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో అభిషేకం లడ్డూ ధర రూ.50 పెంచినట్లు ఆలయ ఈవో అంజనీ దేవి తెలిపారు. గత నెలలో లడ్డూ ధర పెంచినట్లు తెలిపారు. అయితే గతంలో 500 గ్రాముల లడ్డూ రూ.100కు విక్రయించేవారని, సవరించిన ధరలతో రూ. 150కి చేరినట్లు తెలిపారు. తయారీ ధరలు పెరగడమే ఇందుకు కారణంగా చెప్పారు. మిగతా ప్రసాదాల ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదన్నారు.

**డిజిటల్? పేమెంట్స్?తో జర పైలం**

చాలా మంది డిజిటల్? పేమెంట్స్? జరిపేందుకు చాలా సాధారణ పాస్?వర్డ్?లను ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ఇది ఏ మాత్రం సురక్షితం కాదు. డిజిటల్? పేమెంట్? యాప్?లో ఆర్థిక లావాదేవీలు జరిపేందుకు నాలుగు లేదా ఆరు అంకెల పాస్?వర్డ్?ను నమోదు చేయాల్సి ఉంటుంది. కచ్చితంగా ఈ నంబర్? మీకు తప్ప మరెవరికీ తెలియకుండా చూసుకోవాలి. అలాగే ఈ పాస్?వర్డ్?లను తరచుగా మారుస్తూ ఉండాలి. సురక్షితమైన ఆర్థిక లావాదేవీల కోసం బయోమెట్రిక్స్?నూ ఉపయోగించుకోవాలి.

# దేవుడు వరమిచ్చినా - పూజారి కరుణించలే!

- 25 ఏళ్లుగా నిరీక్షణ

**'టీ మీడియా ,జూన్ 8 , సూర్యాపేట :**



పేద గిరిజనుల సొంతింటి కల సాకారం కావాలని 25 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఐదెకరాల భూమిని కొనుగోలు చేసింది. రెండున్నర దశాబ్దాలుగా లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో ఆ లక్ష్యం అటకెక్కింది. ఏళ్లుగా జరుగుతున్న జాప్యంతో జాగాపై పెద్దల కన్నుపడింది. ఇలాగే వదిలేస్తే స్థలమే కనుమరుగయ్యే ప్రమాదం ఉందని స్థానికుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది.

**పెండింగ్?లో ఎంపిక ప్రక్రియ**

సూర్యాపేట జిల్లాలోని అప్పటి గ్రామ పంచాయతీ, ఇప్పటి మున్సిపాలిటీ తిరుమలగిరి పరిధిలోని నెల్లిబండ తండాలో పేదలకు ఇంటి స్థలాలు అందించేందుకు ఐదెకరాల వ్యవసాయ భూమిని అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసింది. సర్వే నంబర్‌లో 174లోని ఈ భూమికి సంబంధించి రైతులకు ఎకరాకు రూ.40 వేల చొప్పున చెల్లించారు. తర్వాత ఇంటి స్థలాలు ఇప్పిస్తామని 150 మంది లబ్ధిదారుల నుంచి తండా పెద్దలు ఒక్కొక్కరి నుంచి రూ.2 వేల చొప్పున వసూలు చేశారు. ఇంటి స్థలాల సంఖ్య కంటే ఆయా స్థలాలను ఆశించే వారు ఎక్కువ కావడంతో లబ్ధిదారుల ఎంపిక తండా పెద్దలకు తలనొప్పిగా మారింది. దీంతో ఎంపిక ప్రక్రియ అటకెక్కింది.

**ఆక్రమణకు గురవుతున్న భూమి**

స్థలం ఖాళీగా ఉండటంతో కొందరు గడ్డివాములు, పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకున్నారు. మరికొందరు భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటున్నారు. రెండు, మూడు రేకుల షెడ్లు ప్రత్యక్షమయ్యాయి. ఇప్పటికైనా భూమి అన్యాక్రాంతం కాకుండా అర్హులైన పేదలను గుర్తించి కొనుగోలు చేసిన స్థలాలను కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

**భరోసా ఇచ్చిన తహసీల్దారు**

ఇళ్లు లేని నిరుపేదలు తమ సమస్యను స్థానిక తహసీల్దారుతో విన్నవించుకున్నారు. గిరిజనుల గోడును తెలుసుకున్న ఆయన, ఈ విషయంపై మున్సిపల్ అధికారులు తమ దృష్టికి తెచ్చినట్లయితే వెంటనే భూ సరిహద్దులు గుర్తిస్తామని భరోసా ఇచ్చారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు వీలైనంత తొందరగా అధికార యంత్రాంగం స్పందించి, తమ ఏళ్లనాటి బాధకు ముగింపు పలకాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 'జూన్' మాసం - వెరీ కాస్ట్‌లీ మంత్?!

**టి మీడియా ,జూన్ 8 ,హైదరాబాద్ బ్యూరో :**

ప్రతి ఏటా జూన్ నెల వచ్చిందంటే చాలు పిల్లల చదువుల ఖర్చులతో తల్లిదండ్రులు, బదిలీల ఖర్చులతో ఉద్యోగులు పడే బాధలు, ఖరీఫ్ సాగుకు పెట్టుబడి ఖర్చులతో రైతులు పడే అవస్థలు మాటల్లో చెప్పలేము. దీనిని ఉద్దేశించి అనేక మంది ముందు నుంచే ప్రణాళికలు వేసుకుంటారు. ఇలా చేసే వారికి ఇబ్బందులు తక్కువగానే ఉంటాయి. అయితే ప్రణాళిక లేనివారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు మాత్రం 'అమ్మో జూన్' అనే పరిస్థితులు నెలకొంటున్నాయి. వేసవి ఎండల నుంచి ఉపశమనం లభించింది అనుకునేలోపు అనేక రకాల ఖర్చుల భారంతో నెల మొత్తం ఉక్కిరి బిక్కిరి అవుతుంటారు. సరైన ప్రణాళికతో అడుగులు వేస్తే ఈ కష్టాలను సులువుగా అధిగమించొచ్చని నిపుణులు అంటున్నారు. మరి ఎలా ప్లాన్ చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.



**విద్యాలయాల ఎంపిక కీలకం**

ప్రైవేటు ఉద్యోగుల వేతనాలు, ఉపాధి శ్రామికులు, రోజువారీ కూలీల వేతనాలు ప్రతి సంవత్సరం పెరిగే పరిస్థితి ఉండదు. అయితే పిల్లల చదువులకు వచ్చేసరికి ప్రతి ఏటా స్కూల్? ఫీజులకు, పుస్తకాలకు వెచ్చించే సొమ్ము పెరుగుతుంది. కేవలం నర్సరీ చదువుకు పాఠశాల పరిస్థితిని అనుసరించి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. అంటే మన చదువులు ఎంత ఖరీదుగా ఉన్నాయనే విషయం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కేవలం పుస్తకాలు కొనుగోలు చేసేందుకే రూ.3 నుంచి రూ.8 వేల వరకు పాఠశాల యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి.

**పెరిగిన సాగు ఖర్చులు**

ఒక సంవత్సరం అతివృష్టి, మరో ఏట అనావృష్టి పరిస్థితులతో పంట నష్టాలు జరుగుతున్నాయి. మరోవైపు పంటలు పండించేందుకు రైతలకు ఏటా పెట్టుబడుల భారం పెరుగుతోంది. దీనిలో భాగంగా ఒకటికి రెండుసార్లు పంటల సాగుకు తోడు రసాయన ఎరువుల వినియోగంతో పంట పండించేందుకు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మరోవైపు చీడపీడలు, రకరకాల పురుగుల బెడద నుంచి పంటలను కాపాడుకునేందుకు మందులకు అదనపు ఖర్చులు చేయాల్సి వస్తోంది.

**ఈ విధానాలను అమలు చేస్తే ఖర్చులు ఆదా**

బ్యాంకుల నుంచి పంటకు అవసరమయ్యే పూర్తి పెట్టుబడి అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ఈ సంవత్సరం బంగారంపై తనఖా రుణాలను రూ. 2.50 లక్షలకే పరిమితం చేయడం కూడా రైతులను మరింత కష్టాల్లోకి నెట్టేలా ఉంది. రాష్ట్రంలో లక్షల మంది రైతులపై ఏటా పెట్టుబడుల భారం పెరుగుతోంది. అన్నదాతలు ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంట మార్పిడి విధానంపై శ్రద్ధ చూపాలి. తక్కువ ఖర్చులు ఉన్న పంటల వైపు మొగ్గుచూపడమే ఉత్తమమని నిపుణులు అంటున్నారు.

**ఉద్యోగులకూ తప్పని తిప్పలు**

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు ఏటా జూన్‌లో బదిలీలు ఉంటాయి. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా వివిధ శాఖల్లో పదోన్నతులు, బదిలీలు చేశారు. మరికొందరికి సాధారణ బదిలీలున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న అనేక మంది వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో ఇంట్లో సామగ్రి తరలింపునకు ప్యాకింగ్, రవాణా, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ఇలా బదిలీపై వెళ్లేవారు కొత్త చోటుకు ముందుగానే వెళ్లి అక్కడి ప్రదేశాన్ని సందర్శించాలి. మనకు అనువైన బడ్జెట్‌లో మంచి సదుపాయాలతో ఉన్న ఇళ్లను చూసుకోవడం ఉత్తమం. ఇద్దరు, ముగ్గురు ఉద్యోగులు కలిసి సామగ్రి రవాణా చేసుకుంటే ఖర్చులు తగ్గుతాయి.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**



ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ వినయ్ రెడ్డి మార్గదర్శకత్వంలో నిర్వహించిన బీఎల్ఏ కార్యక్రమానికి ఏఐపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం మమేకమై కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నాగేష్ రెడ్డి , ఐఎఫ్‌హెచ్‌డబ్ల్యు చైర్‌పర్సన్ కవితా రెడ్డి, సీలం , ఏఐపీసీ ఎంఎస్ఎంఈ రాష్ట్ర విభాగం అధ్యక్షులు శ్రీ శశాంక్ పసుపులేటి , జీఐజీ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అబ్దుల్ రవూఫ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ షకీర్ బేగ్ , ఆర్మూర్ టౌన్ అధ్యక్షులు శ్రీ సాయిబాబా గౌడ్ , లైబ్రరీ చైర్మన్ శ్రీ చంద్ర మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు, ఇన్‌చార్జ్‌లు, ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ బీఎల్ఏ ఏజెంట్లు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**(మొదటిపేజీ తరువాయి...):** చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనపై కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైనటువంటి వైద్యాన్ని అందించాలని అధికారులకు ఆయన ఆదేశాలిచ్చారు.

**మృతుల కుటుంబాలకు ఏపీ మంత్రి లోకేశ్ సంతాపం :** విశాఖ స్టీల్? ప్లాంట్? ప్రమాదంలో కార్మికులు మృతిచెందడం తీరని విషాదమని ఆంధ్రప్రదేశ్? మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్? మీడియా మాధ్యమం ఎక్స్?లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రంగం క్షతగాత్రులకు వైద్యం, ప్రమాద స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తుందని ట్వీట్ చేశారు

**ప్రమాద ఘటనపై ఏపీ హోంమంత్రి ఆరా :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్? హోంమంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అనిత హామీ ఇచ్చారు. ప్రమాద ఘటనకు సంబధించిన వివరాలను అధికారులను అడిగి ఆమె తెలుసుకున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకున్నవెంటనే అనిత విజయనగరం నుంచి హుటాహుటిన విశాఖపట్నం బయల్దేరారు.



## న్యాయబద్ధమైన సమస్య పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**టి మీడియా , జూన్ 8,ఖమ్మం రూరల్:**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలోభాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 క్లస్టర్లను ఏర్పాటు చేసి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15 డివిజన్లకు సంబంధించి చివరి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, సుమారు 3,500 దరఖాస్తులకు పైగా వచ్చాయని తెలిపారు. చివరి దరఖాస్తు స్వీకరించే వరకు తాను స్వయంగా ఇక్కడే ఉండి ప్రజల వినతులు స్వీకరిస్తానని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు ఇప్పటి వరకు 66 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రతి సోమవారం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. అనంతరం మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇళ్ల మంజూరు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.

ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు 21,536 దరఖాస్తులు అందాయని, అందులో అత్యధికంగా 9,731 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయని తెలిపారు. పెన్షన్ల కోసం సుమారు 4,700 దరఖాస్తులు, భూ సమస్యలకు 4 వేల దరఖాస్తులు, గృహజ్యోతి పథకం కోసం 900 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరగడం వల్లే పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. కొద్ది రోజుల్లో ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజుల్లో పాలేరు నియోజక వర్గ పరిధిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.

ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మెన్ నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగా ఏడాది పూర్తి

**టీ మీడియా ,జూన్ 8, ఆత్మకూర్:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవాలయంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రి పదవిలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో 101 టెంకాయలు కొట్టి అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నాగమణి, వైస్ చైర్‌పర్సన్ నల్గొండ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు రవికాంత్, వెంకట నరసింహారావు, మహేష్ కుమార్, దామోదర్, మణివర్ధన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలో ఫోటోలు లేవని కమిషనర్ పై ఆగ్రహం

- బిఆర్ఎస్ నాయకులు

**టీ మీడియా, జూన్ 8, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో సోమవారం ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో భాగంలో వార్డు సభలు జరుగుతున్న సందర్భంలో ఫ్లెక్సీలో చైర్ పర్సన్స్ గోడిసెల సంధ్యారాణి ఫోటో ఉద్దేశపూర్వకంగా వెయ్యకుండా ఒక్క దళిత మహిళను అవమానించిన క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్, అధికారులపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇదంతా మంత్రి వివేక్ వెంకటస్వామి,మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కనుసంధానంలో జరుగుతుంది అని అన్నారు..ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కాకుండా మేము అన్ని విధాలుగా పని చేస్తుంటే అధికారులు మాత్రం మాకు సహకరించకుండా పాలకవర్గాన్ని ఇబ్బంది పెట్టడంచాలాదారుణం అనిచెప్పడంజరిగింది. ఈవార్డు సభలోబిఆర్ఎస్సీనియ ర్నాయకులు, కౌన్సిలర్స్, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో డీలిమిటేషన్ బిల్లును ఓడించాం

- అదే పోరాటాన్ని కొనసాగించాలి
- ఇండియా కూటమి మీటింగ్‌లో ఖర్గే

**టి మీడియా ,జూన్ 8 , ఢిల్లీ బ్యూరో :**

కాంగ్రెస్ నేతృత్వంలో దిల్లీ వేదికగా సోమవారం ప్రారంభమైన ఇండి కూటమి సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు హాజరయ్యారు. ఈ భేటీలో కేంద్రంపై పోరాటంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు సాగాలని విపక్ష నేతలు నిర్ణయించారు. రెండేళ్ల తర్వాత దిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన ప్రతిపక్ష నేతలు దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అందరూ కలిసి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.కూటమి ఛైర్మన్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రారంభోన్యాసం చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ (131 సవరణ) బిల్లు, డీలిమిటేషన్ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లులను ఓడించడంలో కూటమి కనబరిచిన ఐక్యతను ఖర్గే ప్రశంసించారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లను ప్రస్తావించారు. . సర్వే రుతో లక్షలమంది ఓటు హక్కులను కాలరాస్తున్నారని, దర్యాప్తు సంస్థలను పావులుగా వాడుకుంటూ కేంద్రం బీజేపీయేతర రాష్ట్రాలపై వివక్ష చూపిస్తోందని మండిపడ్డారు. పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు, నిరుద్యోగం, పరీక్షల వ్యవస్థ వైఫల్యం వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు.ఇండియా బ్లాక్ నాయకుల ఈ సమావేశానికి మీ అందరికీ స్వాగతం పలుకుతున్నాను. ఈ కూటమి మూడేళ్ల మూడేళ్ల కిందట ఏర్పడింది. మన ముందున్న సమస్యలు మీ అందరికీ బాగా తెలుసు. అందుకే కాబట్టి నేను ఎక్కువసేపు మాట్లాడదలచుకోలేదు. 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో మనమందరం ఏకమై, డీలిమిటేషన్‌పై మోదీ ప్రభుత్వ దురుద్దేశపూర్వక బిల్లులను ఓడించి, మన ఐక్యతను,సంఘీభావాన్ని చాలా నిర్ణయాత్మకంగా ప్రదర్శించాము" అని అన్నారు.

**ఎజెండా ఏంటంటే?**

కూటమిలోని కొన్ని భాగస్వామ్య పక్షాల మధ్య ఇటీవల విభేదాలు తలెత్తడంతో ఈ సమావేశంపై ఉత్కంఠ నెలకొంది. అయితే సమావేశ ఎజెండా గురించి అడగ్గా విపక్ష నేతలను మీడియా అడగ్గా, దీనిపై కూటమి భాగస్వాములు సమష్టిగా నిర్ణయం తీసుకుంటాయని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. అయితే ఈ సమావేశంలో చర్చలకు సంబంధించిన మరిన్ని విషయాలను త్వరలోనే వెల్లడిస్తామని అఖిలేశ్ యాదవ్ చెప్పారు.మరోవైపు, చాలా రోజుల తర్వాత జరుగుతున్న ఈ సమావేశం ప్రతిపక్షాలకు ముఖ్యమైనదని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు. అయితే దీనికి సంబంధించి ప్రత్యేకమైన అజెండా ఏమీ లేదని తెలిపారు. 'బీజేపీ హటావో, దేశ్ బచావో' పిలుపుతో ప్రతిపక్ష కూటమి ఏర్పడిందని గుర్తుచేసిన ఆయన, ప్రజలకు సంబంధించిన సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ భాగస్వామ్య పార్టీలు పరస్పర విశ్వాసం, గౌరవంతో ఎలా కలిసి పనిచేయగలవు? అనే దానిపై సమావేశంలో చర్చిస్తారని రాజా తెలిపారు.

**డీఎంకె దూరం కాకుండా చర్చలు**

ప్రతిపక్ష కూటమి సమావేశంపై ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ సోమవారం బారామతిలో మీడియాతో మాట్లాడారు. ఇండి కూటమికి డీఎంకే దూరంకానుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మిత్ర పక్షాల పార్టీల కీలక నాయకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవాళ దిల్లీలో జరుగుతున్న సమావేశంలో కూటమిలోని సభ్యులు ఎలాంటి తీవ్రమైన నిర్ణయాలు లేదా చర్యలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేయనున్నట్లు చెప్పారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి డీఎంకే దూరం కానుందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న 8 -15 రోజుల్లో కూటమికి చెందిన కీలక నేతలతో సమావేశం నిర్వహించి, సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నిస్తామని పవార్ పేర్కొన్నారు. ఇలాంటి చర్చల వల్ల పరిష్కారం తప్పకుండా దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా, ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్, సోనియాగాంధీ, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ, తేజస్వి యాదవ్, అఖిలేష్ యాదవ్, సుప్రియా సూలే, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ సహా 23 పార్టీల ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు. అయితే ఇవాళ మధ్యాహ్నం కూటమి నేతలు ప్రెస్?మీట్ నిర్వహించనున్నారు. అయితే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ తమకు ద్రోహం చేసిందని ఆరోపించిన డీఎంకే ఈ సమావేశానికి దురంగా ఉంది. అలాగే ఇండి కూటమిలో తాము భాగం కాదని ఇప్పటికే ప్రకటించిన ఆప్? కూడా ఈ సమావేశానికి హాజరుకావడం లేదు.



# కేంద్ర మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందే

- ఇండియా కూటమి డిమాండ్?

**టి మీడియా ,జూన్ 8 , ఢిల్లీ బ్యూరో :**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరించారు. పరీక్షలు, నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 13లోగా మంత్రి పదవి నుంచి తప్పుకోకపోతే పలు రాష్ట్రాలు, నగరాల్లో ప్రత్యక్షంగా పర్యటించి నిరసనలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఇటీవల దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన అనంతరం ఉద్యమాన్ని మరింత విస్తరించే దిశగా పార్టీ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం విడుదల చేసిన వీడియో సందేశంలో దీప్కే తన భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు.



**దేశవ్యాప్తంగా నిరసనలకు సిద్ధం**

"జూన్ 13 వరకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే ఉద్యమాన్ని మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్తామని ఇప్పటికే చెప్పాను. ఆ దిశగా ఇప్పుడు చర్యలు ప్రారంభిస్తున్నాం. మంత్రి పదవి నుంచి తప్పుకోకపోతే నేను స్వయంగా వివిధ రాష్ట్రాలు, నగరాలకు వెళ్లి నిరసనలు చేపడతాను. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నందుకు ఆయన బాధ్యత వహించాల్సిందే" అని దీప్కే పేర్కొన్నారు. ఆయన ప్రకారం, రాష్ట్రాల స్థాయిలో చేపట్టే నిరసనల తర్వాత కూడా కేంద్రం స్పందించకపోతే మరోసారి జాతీయ స్థాయి ఉద్యమం నిర్వహించనున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి దిల్లీలో భారీ ఆందోళన చేపట్టనున్నట్లు వెల్లడించారు.

**'రాజీనామా చేసే వరకు ఆగం'**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని దీప్కే స్పష్టం చేశారు. 'ఒక కోటి మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింది. అందుకే మంత్రి నైతిక బాధ్యత తీసుకుని పదవి నుంచి తప్పుకోవాలి. రాజీనామా జరిగే వరకు మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు' అని ఆయన అన్నారు.

**బంగ్లాదేశ్, నేపాల్ ఉద్యమాలతో పోలిక వద్దు**

ఇటీవల పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్‌లో యువత ఆధ్వర్యంలో జరిగిన నిరసనల గురించి విలేకరులు ప్రశ్నించగా దీప్కే స్పందించారు. తమ ఉద్యమాన్ని ఆ దేశాల్లో జరిగిన పరిణామాలతో పోల్చడం సరికాదన్నారు. 'భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. ఇక్కడ సమస్యలను చట్టబద్ధంగా, శాంతియుతంగా ప్రస్తావించే అవకాశాలు ఉన్నాయి. కొందరు మా ఉద్యమాన్ని బంగ్లాదేశ్, నేపాల్ ఘటనలతో పోలుస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మేము దేశంలో అశాంతి సృష్టించాలనుకోవడం లేదు' అని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసన పూర్తిగా శాంతియుతంగా జరిగిందని, దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని గుర్తు చేశారు. భవిష్యత్తులో నిర్వహించే నిరసనలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

**సోషల్ మీడియా నుంచి వీధి ఉద్యమంగా!**

సీజేపీ ఉద్యమం ఈ ఏడాది మే నెలలో సోషల్ మీడియా వేదికగా ప్రారంభమైంది. కాక్రోచ్ అనే పదాన్ని వ్యంగ్యంగా ఉపయోగిస్తూ ప్రారంభమైన ప్రచారం తక్కువ సమయంలోనే యువతలో విస్తృత స్పందన పొందింది. పార్టీ వర్గాల ప్రకారం, సోషల్ మీడియా వేదిక ఇన్‌స్టాగ్రామ్‌లో సీజేపీకి 2.2 కోట్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఈ మద్దతుతోనే జూన్ 6న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు.

**కాక్రోచ్ మాస్కులతో నిరసన**

జంతర్‌మంతర్ ఆందోళనలో పాల్గొన్న పలువురు యువత కాక్రోచ్ మాస్కులు ధరించి తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ పోస్టర్లు ప్రదర్శించారు. అదే సమయంలో విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది నిరసనకారులు రాజకీయ అంశాలపైనా స్పందిస్తూ నినాదాలు చేశారు. దేశంలో మతపరమైన రాజకీయాలకు బదులుగా విద్య, ఉపాధి వంటి అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు. భారత్ మాతా కి జై నినాదాలతో తమ కార్యక్రమాన్ని కొనసాగించారు.

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం

**(మొదటిపేజీ తరువాయి...)**

సూచించింది. ఇరాన్ చర్యను తీవ్రమైన తప్పిదంగా అభివర్ణించిన ఇజ్రాయెల్, దీనికి తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ సైన్యాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ ఎయాల్ జమీర్ మాట్లాడుతూ, గ్రీన్ సిగ్నల్ లభించిన వెంటనే శత్రుపై పూర్తి స్థాయి శక్తితో దాడి చేస్తామని స్పష్టం చేశారు.

**ఇరాక్, సిరియాలో తాత్కాలికంగా గగనతల మూసివేత**

ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపించిన అనంతరం భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పశ్చిమ ఇరాన్ గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఆ దేశం ప్రకటించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. దేశ గగనతలాన్ని వచ్చే 72 గంటల పాటు మూసివేస్తున్నట్లు ఇరాకీ పౌర విమానయాన సంస్థ ప్రకటించింది. అటు సిరియా కూడా అప్రమత్తమైంది. దక్షిణ సిరియా గగనతలాన్ని 12 గంటల పాటు మూసివేయడంతో పాటు డమాస్కస్? విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసింది.

**'ఇరాన్‌తో కుదుర్చే ఒప్పందాన్ని నెతన్యాహు అంగీకరించాల్సిందే'**

ఇరాన్ దాడుల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ నేతల మధ్య సంప్రదింపులు కూడా జరిగాయి. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు అమెరికా అధికార వర్గాలు వెల్లడించాయి. ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకార చర్యలు చేపట్టకుండా ఉండాలని ట్రంప్ నెతన్యాహుకు సూచించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌తో అమెరికా కుదుర్చుకునే ఏ ఒప్పందాన్నైనా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించక తప్పదని పేర్కొన్నారు. తుది నిర్ణయాలు తీసుకునేది అమెరికానేనని, చర్చల దిశను నిర్ణయించేది తానేనని అని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణి దాడులు జరిగినప్పటికీ, అమెరికా-ఇరాన్ చర్చలను కొనసాగించాలనే తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని ట్రంప్ స్పష్టం చేశారు. తాజా ఉద్రిక్తతలు ఒప్పంద ప్రక్రియను ప్రభావితం చేయవని తెలిపారు.

**ఇరాన్‌లోని సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ ప్రతిదాడులు**

ట్రంప్ వద్దని చెప్పిన ఇజ్రాయెల్ ప్రతిస్పందించింది. సోమవారం ఉదయం పశ్చిమ, మధ్య ఇరాన్‌లోని సైనిక లక్ష్యాలపై వైమానిక దాడులు నిర్వహించినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు ప్రకటించాయి. ఇరాన్ ప్రభుత్వానికి చెందిన సైనిక స్థావరాలు, ఇతర వ్యూహాత్మక లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేపట్టినట్లు వెల్లడించింది. ఈ దాడుల తర్వాత ఇరాన్‌లోని పలు నగరాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు సమాచారం. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టెహ్రాన్?లోని ఇమామ్ ఖొమేనీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చే అన్ని విమానాల రాకను ఇరాన్ తాత్కాలికంగా నిలిపివేసింది.

## భూ రికార్డుల్లో అక్రమాలను ప్రక్షాళన చేస్తున్నాం

- సీఎం చంద్రబాబు

**టి మీడియా ,జూన్ 8 , అమరావతి బ్యూరో :**



ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం భూ రికార్డుల్లో అక్రమాలను ప్రక్షాళన చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్?లో భూముల సమస్యలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఏపీని బ్రిటిష్ వాళ్లు పాలించారు కాబట్టే ఇవి తక్కువగా ఉన్నాయని, తెలంగాణలోని నిజాం పాలనలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. నిజాం పాలనలో చాలామందికి ల్యాండ్స్ రిజిస్ట్రేషన్లు చేసేవారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ నియోజకవర్గ పరిధిలోని సిద్ధాంతంలో ఏర్పాటు చేసిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు రైతులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన పాసు పుస్తకాలను అందజేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని చంద్రబాబు గుర్తు చేశారు. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూములను సర్వే చేశామని తెలిపారు. ఎవరైనా హ్యాక్ చేసినా వెంటనే తెలిసిపోతుందని చెప్పారు. అన్నదాతల సమక్షంలో సర్వే చేసి ఈకేవైసీ తీసుకున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు 6688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామని, 26.46 లక్షల మందికి పట్టాదారు పాసు పుస్తకాలిచ్చామని చంద్రబాబు వివరించారు.ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. చేప ఉత్పత్తులకు వాల్యూ యాడ్ జోడిస్తే మరిన్ని ఉపయోగాలున్నాయని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఎక్కడ చూసినా నీరే ఉంటుందని కానీ విపరీతమైన కాలుష్యం వల్ల తాగడానికి పనికి రావన్నారు. అందుకే ధవళేశ్వరం నుంచి స్వచ్ఛమైన జలాలు ఇస్తామని భరోసానిచ్చారు. జిల్లాలో ఆర్?అండ్?బీ పరిధిలోకి వచ్చే రహదారులను గుర్తించి సిమెంట్ రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రానికి పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. 20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. 22 లక్షలమందికి ఉద్యోగాలు వస్తున్నాయి. మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలిచ్చాం. 16,500 మందికి టీచర్ పోస్టులిచ్చాం. ఎన్ని కుట్రలు పన్నినా ఏడాదిలోగా పోస్టులిచ్చాం. పరీక్షలంటే తెలియనివాళ్లు మాపై విమర్శలు చేస్తున్నారు. గొడ్డలి పార్టీ చేసేవన్నీ తప్పుడు ప్రచారాలే. నేరాలు-ఘోరాలు చేసి ఎదుటివాళ్లపై వేస్తారు. బాబాయ్‌ను చంపేసి గుండెపోటుగా చిత్రీకరించారని' చంద్రబాబు విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతుల బాధలు గుర్తుకురావని చంద్రబాబు పేర్కొన్నారు. కోడికత్తి డ్రామాలాడే వారికి వరి కోతలు తెలియవని వ్యాఖ్యానించారు. గంజాయి బ్యాచ్‌ను ఓదార్చే వారికి సాగు తెలియదన్నారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించాలని చూశారని ఈ జన్మలోనే వారిని ఆ దేవుడు శిక్షిస్తాడని తెలిపారు. పీ4 ద్వారా పేదల జీవితం మార్చాలని ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి సేవలు సులభతరం చేశామని చంద్రబాబు వెల్లడించారు.